# జిల్లావార్తలు

5వ పేజీ కొరవ

జిల్లాలో తీవ్ర కరువు వర్షాభావ పరిస్థితుల వల్ల తీసుకొన్న రుణాలు సకాలంలో వసూలు కానందున జిల్లాలోని బ్రాంచీలను ఎ.బి.సి అనే మూడు కేటగిరిల క్రింద చేర్చారని. విరివిగా రుణాలు పొందేందుకు మొత్తం 172 శాఖల్లో 35 మాత్రమే అర్హత సంపాదించాయన్నారు. ఈ పరిస్థితిని నివారించేందుకు త్వరలో అన్ని శాఖలను సందర్శించి సమీక్షా సమావేశాలు పెట్టి రుణ వసూలు శాతాన్ని పెంచుతానన్నారు. త్వరలోనే ఆప్కాబ్ ఛైర్మన్‌ను కలిసి అదనపు నిధుల కోసం ప్రయత్నం చేస్తానన్నారు. జిల్లాలోని అందరు శాసన సభ్యులను కలుపుకొని విధులు విజయవంతంగా నిర్వహిస్తానన్నారు.

## ఇంటి స్థలం కోసం పదేళ్లుగా దరఖాస్తులు

సంగం రెవిన్యూ కార్యాలయం పేదలకు ఉపయోగపడటంలో విఫలమై, రాజకీయ నేతలకు సలాం కొడుతోంది. స్థానికంగా వుండే అన్నెం చిన్నయ్య తన కుమారులు నలుగురితో కలసి ఇంటి స్థలం కొరకు పదేళ్లుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు ఖాతరు చేయటం లేదు. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని చెప్పినట్లు వీరు వాపోయారు. పదేళ్లుగా ఈ తండ్రీ కొడుకులు ప్రతివారం మండల కార్యాలయానికి వెళ్లి వినతి పత్రాలు ఇస్తూనే వున్నారు. అయితే అధికారుల్లో ఎటువంటి చలనం లేదు. మాజీ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సంగంలో ఏప్రిల్ మాసంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్‌లో కలెక్టర్ జాప్యం విషయం తెలుసుకొని రెవిన్యూ అధికారులను మందలించారు. వచ్చే జన్మభూమి కార్యక్రమం లోపు వీళ్లకు నివాస స్థలాలు ఇవ్వాలని ఆదేశించారు. తర్వాత జూన్ నెలలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. అయినా అధికారులలో చలనం లేకపోవటంతో నోడల్ అధికారికి అర్జీ ఇచ్చి జరిగిన విషయం చెప్పారు. నిరుపేదలైన వీరు పనికట్టుకొని నివాస స్థలాల కొరకు అధికారుల చుట్టూ తిరుగుతున్నా పని జరగడం లేదు. స్థానికంగా తిరుమనతిప్ప వద్ద కొందరికి నివాస స్థలాలు ఇచ్చారు. ఈ స్థలాలను కొందరు ధనవంతులు కొనుగోలు చేసేశారు. ప్రభుత్వం నిరుపేదలకు ఇవ్వాల్సిన నివాస స్థలాలు పరుల పాలవుతున్నాయి. ప్రజలకు ఉపయోగపడాల్సిన సంగం రెవిన్యూ కార్యాలయం రాజకీయ నేతలకు కుర్చీలు వేసి టీలు, కాఫీలు ఇచ్చి మర్యాద చేస్తున్నారే కాని, అర్హులకు న్యాయం చేయడంలో విఫలమవుతుందనే దానికి ఇంతకన్నా వుదాహరణ మరొకటి అక్కరలేదను కొంటాం.

## నాడు పాఠశాల - నేడు పశువుల శాల

సంగంలో రెండు దశాబ్దాల క్రితం చిన్నారుల విద్యాబోధనకు నిర్మించిన ప్రాథమిక పాఠశాల నేడు దురాక్రమణలకు గురై పశువుల దొడ్డిగా మారింది. 1976 సంవత్సరంలో ప్రభుత్వం సంగం దళిత వాడలో లక్ష రూపాయల వ్యయంతో ప్రాథమిక పాఠశాలను నిర్మించింది. నాటి నుంచి 1983 సంవత్సరం వరకు ఇది పాఠశాలగానే పనిచేసింది. అనంతరం సంగం మండల పరిషత్ కార్యాలయం అధికారులు స్థానికంగా వున్న కమ్యూనిటీహాలును పాఠశాలగా మార్చి విద్యాబోధన చేస్తున్నారు. తర్వాత పాత పాఠశాల శిథిలావస్థకు చేరుకొని గోడలు మొత్తం బీటలువారి, వరండా కూలేందుకు సిద్ధంగా వుంది. కొందరు ఈ పాఠశాలను తమ స్వంత స్థలంగా ఆక్రమించుకొని పశువుల దొడ్డిగా మార్చారు. లక్షల వ్యయంతో నిర్మించిన ఈ భవనం దురాక్రమించి ఉన్నతాధికారులలో చలనం లేకపోవటం గమనార్హం. ప్రజలకు అత్యవసర వేళల్లో ఉపయోగపడే కమ్యూనిటీహాలు పాఠశాలగా మార్చటంతో పలు ఇబ్బందులకు గురౌతున్నారు. గత రెండు నెలల క్రితం తుఫానుతో భయభ్రాంతులైన ప్రజలు ఎటువంటి రక్షణ భవనం లేక శివాలయంలో తలదాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## లక్ష రూపాయల విలువైన నగలు చోరి

పొదలకూరు మండలం బిరదవోలు గ్రామంలోని ఒక ఇంట్లోకి మంగళవారం రాత్రి దొంగలు ప్రవేశించి సుమారు లక్ష రూపాయల విలువైన బంగారు వస్తువులు చేతి గడియారాలు దోచుకెళ్లారని పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన శ్రీనివాసులు ఇంట్లోకి దొంగలు ప్రవేశించి గడిపగులకొట్టి సూట్‌కేసులో దాచివున్న బంగారు నగలను, చేతిగడియారాలను అపహరించుక వెళ్లారని చెప్పారు. పొదలకూరు సిఐ బుధవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రాథమిక దర్యాప్తు నిర్వహించారు.



జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వేదికపై కలెక్టర్ అనంతరాము, జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు, సిఇఓ వెంకటేశ్వర్లు వున్నారు.

## అసమ్మతి

5వ పేజీ కొరవ

మన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో ప్రస్తుతం 7కోట్ల రూపాయలతో పనికి ఆహార పథకం క్రింద పనులు చేపట్టి జరుగుతున్నాయన్నారు.

**జమీన్‌రైతు చందా**
సంవత్సరానికి రూ.150లు
విడిప్రతి రూ.3.00లు




... Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.